## అధ్యాయము 21

# యాజకులను గూర్చిన నియమావళి

అధ్యాయము 21 ఇశ్రాయేలీయుల యాజకులను గూర్చి ఉద్దేశించిన రెండు అధ్యాయములలో మొదటిదిగా ఉంది. ఈ పుస్తకములో ఏదైనా భాగమునకు "యాజకుల పుస్తకము" అని పేరు పెట్టవచ్చును అంటే అది ఇదే. ఈ అధ్యాయములో ఎవరైనా చనిపోయినప్పుడు యాజకుని యొక్క ప్రవర్తన, యాజకుని యొక్క వ్యక్తిగత రూపమును గూర్చి, యాజకుని కుటుంబము మరియు వివాహమును గూర్చి మరియు యాజకులు యాజకత్వము బాధ్యత నుండి తొలగించు వ్యక్తిగత లోపములను గూర్చి చర్చించబడింది. తరువాత అధ్యాయములో అర్పణలో యాజకులకు ఇవ్వవలసిన భాగమును గూర్చి, ప్రజల నుండి అర్పణలను అంగీకరించునప్పుడు యాజకులు ఏమి జాగ్రత్తలు వహించాలను దానినిబట్టి ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

ఇక్కడ యాజకులకు మాత్రమే శ్రద్ధ ఎందుకు ఇవ్వాబడింది? వారు దేవుని పరిశుద్ధ ప్రజలకు బదులుగా ఆయనకు విజ్ఞాపన చేస్తారు గనుక. అందువలన, వారు పరిశుద్ధంగా ఉండాలి; మరియు వారు జరిగించుచున్న కార్యములు కూడా ఇశ్రాయేలీయుల పరిశుద్ధను కాపాడునట్లు ఉండాలి. అందువలన, వారు తమ యొక్క ప్రత్యేకతను కాపాడుకోవడం ప్రాముఖ్యం. లేవీయకాండము 21 మరియు 22లోని విధులు ఆ యొక్క విషయమును నెరవేర్చుట కొరకు నియమించబడెను.

కొన్ని సందర్భాలలో, యాజకులు మిగిలిన ప్రజల కంటే ఉన్నత ప్రమాణాలతో ఉన్నారు. ఇశ్రాయేలీయులందరు పరిశుద్ధులుగా ఉన్నను, మిగిలిన ప్రజల కంటే యాజకులు మరింత పరిశుద్ధంగా పరిగణించబడ్డారనిన సత్యమును ఇది ప్రతిబింబిస్తుంది.[1] పరిశుద్ధత యొక్క ఉన్నత ప్రమాణము వారు మరింత అదనపు పరిమితులు కలిగి జీవించవలసిన అవసరమును సూచిస్తుంది.

### యాజకులను గూర్చిన నియమాలు (21:1-9)

**[1]మరియు యెహోవా మోషేతో ఇట్లనెను. [2]యాజకులగు అహరోను కుమారులతో ఇట్లనుము మీలో ఎవడును తన ప్రజలలో శవమును ముట్టుటవలన తన్ను**

**అపవిత్రపరచుకొనరాదు. అయితే తనకు సమీప రక్త సంబంధులు, అనగా తన తల్లి, తండ్రి, కుమారుడు, కుమార్తె, సహోదరుడు, [3]తనకు సమీపముగానున్న శుద్ధ సహోదరియగు అవివాహిత కన్యక, అను వీరియొక్క శవమునుముట్టి తన్ను అపవిత్రపరచు కొనవచ్చును. [4]అతడు తన ప్రజలలో యజమానుడు గనుక తన్ను అపవిత్రపరచు కొని సామాన్యునిగా చేసికొనరాదు. [5]వారు తమ తలలు బోడిచేసికొనరాదు. గడ్డపు ప్రక్కలను క్షౌరము చేసికొన రాదు, కత్తితో దేహమును కోసికొనరాదు. [6]వారు తమ దేవునికి ప్రతిష్ఠితమైనవారుగా ఉండవలెను. కావున వారు తమ దేవుని నామమును అపవిత్రపరచరాదు. ఏలయనగా వారు తమ దేవునికి అహారమును, అనగా యెహోవాకు హోమద్రవ్యములను అర్పించువారు; కావున వారు పరిశుద్ధులై యుండవలెను. [7]వారు జార స్త్రీనే గాని భ్రష్టురాలినేగాని పెండ్లిచేసికొనకూడదు. పెనిమిటి విడనాడిన స్త్రీని పెండ్లి చేసికొనకూడదు. ఏలయనగా యాజకుడు తన దేవునికి ప్రతిష్ఠితుడు. [8]అతడు నీ దేవునికి ఆహారమును అర్పించువాడు గనుక నీవు అతని పరిశుద్ధపరచ వలెను. మిమ్మును పరిశుద్ధపరచు యెహోవా అను నేను పరిశుద్ధుడను గనుక అతడు మీ దృష్టికి పరిశుద్ధుడు కావ లెను. [9]మరియు యాజకుని కుమార్తె జారత్వమువలన తన్ను అపవిత్రపరచు కొనినయెడల ఆమె తన తండ్రిని అపవిత్ర పరచునది. అగ్నితో ఆమెను దహింపవలెను.**

యాజకులందరికి వర్తించు సూత్రములతో అధ్యాయములోని నియమాలు ప్రారంభమౌతాయి.

**వచనములు 1-4.** లేవీయకాండములో అగుపడు నియమాలన్నిటిలో, ఇప్పుడు చెప్పబడే నియమాలన్నియు దేవుని ద్వారా **మోషేకు** ఇవ్వబడెను. ఇక్కడ వ్యత్యాసము ఏమనగా ఇక్కడ ఇవ్వబడిన నియమాలు ఇశ్రాయేలీయులందరికి కాదు, కాని **యాజకులకు, అహరోను కుమారులకు.** అయితే, నియమాలలోని సందేశమును అందరూ వినాలి, లేదా చదవాలి - యాజకులు కానివారైనను సరే.

*చనిపోయినవారి కొరకు విలపించుట.* యాజకులపై ఉంచబడిన మొదటి నిషేధము ఏదనగా తన ప్రజలలో **శవమును** ముట్టుటవలన **అపవిత్రపరచుకొనకూడదు** (21:1). ఈ సందర్భములో "అపవిత్రపరచుకొనుట" అనగా శవమును ముట్టుట వలన అపవిత్రపరచబడుట.

శవమును ముట్టుట యాజకులకు నిషేధించబడిన విషయము. అదియు కాక, అతడు సమాధి కార్యక్రమములకు హాజరు కాకూడదు లేదా ఇతరులు చేయునట్లుగా స్నేహితుల మరణమును బట్టి లేదా పరిచయస్థుల మరణమును బట్టి విచారమును ప్రదర్శించుటకు సమాధి కార్యక్రమములలో పాల్గొనకూడదు. ఎవరైనా చనిపోయినప్పుడు, ఇతరులు తమ వస్త్రములను చింపుకొని తమ తలల మీద బూడిద పోసుకోవచ్చు, కాని యాజకులు అలా చేయకూడదు.

అయితే, 21:2, 3 ఈ నియమమునకు కొంత మినహాయింపును కలిగిస్తుంది. **తనకు సమీప రక్త సంబంధులు, అనగా తన తల్లి, తండ్రి, కుమారుడు, కుమార్తె, సహోదరుడు**, మరియు **అవివాహిత కన్యక** శవమును బట్టి యాజకులు విలపించవచ్చునని ధర్మశాస్త్రము సెలవిస్తుంది. అతని "సహోదరియైన అవివాహిత

కన్యక" అనగా "అవివాహిత కన్యక." ఆమె వివాహితురాలైతే, ఆమె సమాధి కార్యక్రమమునకు ఆమె యొక్క భర్త బాధ్యుడు (ఆమె అతని "కుటుంబముకు" మరియు అతనికి చెందినది గనుక). ఆమె అవివాహితురాలైన కన్యక గనుక, యాజకుడు (బహుశా అతని తల్లిదండ్రులతో సహా) ఆమె యొక్క చివరి కార్యక్రమముల కొరకైన బాధ్యతను కలిగియుండువాడు. సమీప రక్తసంబంధుల జాబితాలో యాజకుని భార్యను గూర్చి చెప్పబడనప్పటికి, ఆమె శవమును బట్టి కూడా అతడు విలపించుటకు అనుమతించబడెనని చెప్పవచ్చును. Gordon J. Wenham ఇలా చెప్పారు, "ఆమె అతనితో 'ఒకే శరీరము' గనుక ఆమె వలన తన్నుతానే అపవిత్రపరచుకొనే అవకాశం ఉన్నట్లు ధర్మశాస్త్రము చూపిస్తున్నట్లు తెలిపెను."[3]

21:4ను గూర్చి హెబ్రీ వాక్యభాగము గుప్తంగా ఉన్నది.[4] కొంతమంది ఈ వచనమును ఇలా అర్థం చేసుకొన్నారు: "ఒక భర్తగా తన భార్య, తన అత్త మరియు కోడలి సమాధి కార్యక్రమములో పాల్గొనుట ద్వారా తన్నుతాను అపవిత్రపరచకొనకూడదు." C. F. Keil and F. Delitzsch ఈ అనువాదమును తిరస్కరించాలని వాదించారు.

> అంతేగాక, అత్తగారు మరియు కోడలు యొక్క అనాలోచిత పరిచయంతో పాటుగా, 2వ వచనములో "తనకు దగ్గరగా ఉన్న బంధువులలో" భార్య చేర్చబడినది అను వాస్తవములో, భార్య మరణము యొక్క అపవిత్రతను గూర్చిన మన యొక్క ఆలోచనను నిషేదించుటకు తగినంత [రుజువు] కలదు.[5]

ఈ వచనం యొక్క క్లిష్టత వివిధ అనువాదముల వలన స్పష్టముగా కనబడుతుంది. NASBలో **అతడు తన ప్రజల మధ్య వివాహము చేసుకొనుట ద్వారా తనను తాను అపవిత్రపరచుకొనకూడదు**, అని ఉండగా, NRSV "తన ప్రజలలోనుండి ఒక భర్తగా ఉండి తనను తాను అపవిత్రపరచుకొనకూడదు" అని అనువదించింది. NAB "తన కుటుంబమునకు వెలుపల వివాహం చేసుకొనిన ఒక సహోదరిని బట్టి తననుతాను అపవిత్రపరచుకొనకూడదు" అని అనువదించినది. మరియు NIV "వివాహము ద్వారా తనకు సంబంధించిన బంధువులను బట్టి అతడు తననుతాను అపవిత్రపరచుకొనకూడదు" అని చెప్పుచున్నది. బహుశా R. K. Harrison సూచించినది ఉత్తమ అనువాదం అయ్యుండొచ్చు: "ప్రజలలో నాయకునిగా ఉంటూ తననుతాను అపవిత్రపరచుకుంటూ, తననుతాను అపవిత్రపరచుకొనకూడదు"[6] యాజకుడు ప్రజలకు నాయకుడు గనుక, తన స్వంత బంధువు యొక్క మరణము నందు తప్ప మరి ఎవరి మరణమునందు దుఃఖించకూడదు అనునది ఒక సాధారణ ఆలోచనగా ఉన్నది. అలా చేయుట అనునది **తనను అపవిత్రపరుస్తుంది**. ఇది తన పని చేయుటకు అసాధ్యపరుస్తుంది గనుక, అది ప్రజలందరినీ బాధిస్తుంది.

**వచనము 5.** *వ్యక్తిగత ప్రదర్శన.* తమ **తలలను బోడి చేసుకొనుటకు**, **గడ్డపు ప్రక్కలను క్షౌరము** చేసుకొనుటకు మరియు **దేహమును కత్తితో కోసుకొనుటకు** ఎదురే ఉన్న నిషేధాలు అనునవి దాదాపు ఇశ్రాయేలీయులు నిషేదించవలసిన అన్య ఆచారాలకు సంబంధించినవి. బహుశా, ఇవి ఇశ్రాయేలీయులు కాని వారు విచారించవలసిన కొన్ని విషయాలు. R. Laird Harris, "బయలుదేవత మరియు

అనాతుదేవతల యొక్క పురాతన కథలో, బయలు దేవుడు చంపబడ్డాడు మరియు ఇతర దేవుళ్ళు, అతని స్నేహితులు, వారి బుగ్గలు మరియు గడ్డములను కోసుకొని మరియు ముంజేతులను, రొమ్ములను మరియు వణుక భాగాలను చీల్చుకున్నారు"[7] అని ఎత్తి చూపాడు. దేవతల గురించిన కథలు ఆ కథలను రూపొందించిన మనుష్యుల యొక్క ఆచారాలను ప్రతిబింబిస్తాయి అనే భావనలో, దుఃఖించే అన్యదేవతలు ముక్కోణముగా తమను తాము నాశనం చేసుకొన్నారని స్పష్టమౌతుంది.

**వచనము 6.** *నియమాల యొక్క మొదటి కారణం: దేవుని యొక్క పరిశుద్ధత.* ఈ నియమాలను యాజకులు ఎందుకు పాటించాలి? **వారు తమా దేవునికి ప్రతిష్ఠితమైనవారుగా ఉండవలెను** అని చెప్తూ 6వ వచనం దీనికి సమాధానమిస్తుంది. ఈ బలులు అప్పుడు **తమ దేవునికి ఆహారము** అని పిలువబడేవి. అగ్నిచేత కాల్చబడిన అర్పణలు వాటిని స్వీకరించి అంగీకరించే తమ దేవునికి "ఆహారము"గా భావించబడేవి. ఇతర అర్పణలు సంబంధించి, బలులలో కొంత భాగము యాజకులకు చెందినది మరియు వాటిని వారు ఆహారముగా సేవించెడివారు. యాజకులు ఈ పరిశుద్ధ దేవునికి "ఆహారము" ఇస్తున్నందున, వారి తమను తాము **పరిశుద్ధముగా** ఉంచుకొనవలసియున్నది, ఎవరైనా మరణించినప్పుడు (లేదా వేరే ఏ విధముచేతనైనా) తమను తాము **అపవిత్రపరచుకొనుట** ద్వారా వారు తమ దేవుని యొక్క **నామమును** అపవిత్రపరచకుండా చూచుకొనవలెను.

**వచనము 7.** *వివాహము.* ఒక యాజకునిగా ఉండుట అనునది తన వివాహపు ఎంపికను కూడా ప్రభావితం చేస్తుంది. యాజకుడు **ఒక స్త్రీని . . . జారస్త్రీనే గాని భ్రష్టురాలినే గాని** లేదా **పెనిమిటి విడనాడిన స్త్రీని** పెండ్లి చేసుకొన కూడదు అని దేవుడు అహరోనుకు ఆదేశించాడు. స్పష్టంగా, ఒక సాధారణ యాజకుడు విధవరాలును వివాహము చేసుకొనవచ్చు, ప్రధాన యాజకుడు చేసుకొనకూడదు; అతడు "ఒక కన్యకను" - వివాహము చేసుకొనని స్త్రీని వివాహము చేసుకొనవలెను (21:13, 14).

7వ వచనములోని ఉత్తర్వునకు సుధీర్ఘ వివరణ ఇవ్వబడలేదు. మొట్టమొదటిగా, ఒక యాజకుడు ఒక జారస్త్రీని వివాహము చేసుకొనుట అనునది అతనిని అపవిత్రపరచుకొనుటకు కారణం అవుతుంది, లేదా ఆమె యొక్క పాప జీవనశైలితో అతనికి ఉన్న అనుబంధం ద్వారా అపవిత్రపరుస్తుంది. రెండవ సందర్భంలో, ఆ పురుషునికి తన భార్యలో ఏదైనా "కొన్ని అసభ్యతలు" కనుగొనినట్లయితే ఆమెకు విడాకులు ఇచ్చేందుకు ధర్మశాస్త్రము అంగీకరిస్తుంది (ద్వితీ. 24:1). సిద్ధాంతపరంగా, విడాకులు తీసుకొన్న ఏ స్త్రీ అయినా "అసభ్యతను" ప్రదర్శిస్తుంది; మరియు అటువంటి అసభ్యత తనను వివాహము చేసుకొన్నా యాజకున్ని అపవిత్రపరుస్తుంది.

ఈ నియంమం, ఈ అధ్యాయానికి ముందున్న వాటివలె, ఆచారబద్ధమైన అపవిత్రతను తెలియజేస్తుంది కాని నైతిక పాపమును కాదు. యాజకుడు ఒక జార స్త్రీని లేదా విడాకులు తీసుకున్న స్త్రీని వివాహము చేసుకొనకూడదు ఎందుకంటే అది అతనిని అపవిత్రపరుస్తుంది, అది ఒక నైతిక పాపము అవుతుందని మాత్రము కాదు. అందువలన, యాజకుడు అటువంటి అపవిత్రతను నివారించాలి, ఎందుకంటే, అతడు "తన దేవునికి పరిశుద్ధుడు".

**వచనము 8.** *నియమాల యొక్క రెండవ కారణం: యాజకుని యొక్క పరిశుద్ధత.*

ఈ వచనపు సందేశము కేవలము యాజకులకు మాత్రమే కాదు, మొత్తం సమాజానికి కూడా తెలుపబడినది. Erhard S. Gerstenberger వివరణ ప్రకారము,

> మూడవ వ్యక్తి ఏక వచనములో ఇవ్వబడిన ఒక స్పష్టమైన ఉపదేశము ఇప్పుడు సంఘమునకు ఒక వ్యక్తిగత హెచ్చరికగా మారుతుంది. "అతడు నీ దేవునికి ఆహారము అర్పించువాడు గనుక నీవు అతని పరిశుద్ధపరచవలెను" . . . యెహోవాచే పరిశుద్ధపరచబడిన సమాజములోని సభ్యులు, తమ యాజకుల పరిశుద్ధతను గౌరవించి, ప్రోత్సహించాలి.[8]

ప్రజలు యాజకుని **పరిశుద్ధపరచవలెను** ఎందుకంటే వారే తమ **దేవునికి ఆహారమును** అర్పించువారు. యాజకులే ఆయనకు దహన బలులు అర్పించువారు గనుక (21:6 వివరణను చూడండి), సమాజము అంతయు వారిని **పరిశుద్ధులుగా** భావించాలి. ప్రజలు ఇలా ఎందుకు చేయాలంటే ఆయన **పరిశుద్ధుడు**, వారిని పరిశుద్ధపరచు (లేదా పరిశుద్ధముగా ఉండుటకు వేరుపరచిన) వాడు **యెహోవాయే.**

**వచనము 9.** *యాజకుని యొక్క కుటుంబము.* యాజకుని యొక్క పరిశుద్ధత అతడు పెండ్లి చేసుకొను వ్యక్తిని మాత్రమే ప్రభావితము చేయుటయే గాక, తన కుటుంబములో కూడా అది ప్రతిబింబించవలసియుంది. వాస్తవానికి ఒకవేళ తన కుమార్తె జారత్వము వలన తనను తాను అపవిత్రపరచుకొనిన యెడల, ఆమె చంపబడవలసియున్నది. ఆమెను **అగ్నితో దహింపవలెను**, బహుశా ఆమెను రాళ్ళతో కొట్టిన తరువాత ఆమె యొక్క శవాన్ని బూడిద చేయవలసి ఉంది అని అర్థం. మరలా, యాజకులు అపవిత్రత లేదా అపరిశుభ్రత నుండి స్వతంత్రులుగా ఉంచాలని ధర్మశాస్త్ర ఉద్దేశ్యముగా ఉంది. ఒక వ్యభిచారిగా పనిచేస్తున్న కుమార్తె (ఇంట్లో నివసిస్తుంటే), కనీసం అలా చెప్పడానికి కూడా, అపవిత్రమైనదిగా రూపొందించారు.

## ప్రధాన యాజకుని కొరకైన నియమాలు (21:10-15)

**10ప్రధానయాజకుడగుటకై తన సహోదరులలో ఎవరి తలమీద అభిషేకతైలము పోయబడునో, యాజకవస్త్రములు వేసికొనుటకు ఎవరు ప్రతిష్ఠింపబడునో అతడు తన తలకప్పును తీయరాదు; తన బట్టలను చింపుకొనరాదు; 11అతడు శవముదగ్గరకు పోరాదు; తన తండ్రి శవమువలననే గాని తన తల్లి శవమువలననే గాని తన్ను అపవిత్రపరచుకొనరాదు. 12దేవుని అభిషేక తైలము అనెడు కిరీటముగా అతని మీద ఉండును గనుక అతడు పరిశుద్ధమందిరమును విడిచి వెళ్లరాదు; తన దేవుని పరిశుద్ధమందిరమును అపవిత్రపరచరాదు; నేను యెహోవాను 13అతడు కన్యకను పెండ్లిచేసి కొనవలెను. 14విధవరాలినైనను విడనాడబడినదానినైనను భ్రష్టురాలినైనను, అనగా జారస్త్రీనైనను అట్టివారిని పెండ్లిచేసికొనక తన ప్రజలలోని కన్యకనే పెండ్లి చేసికొనవలెను. 15యెహోవా అను నేను అతని పరిశుద్ధపరచు వాడను గనుక అతడు తన ప్రజలలో తన సంతానమును అపవిత్రపరచకూడదని వారితో చెప్పుము.**

ప్రధాన యాజకులకు మాత్రమే వర్తించే నిబంధనలు యాజకులకు

చేర్చబడినాయి.

**వచనములు 10-12.** *మరణించిన వారికొరకు దుఃఖించుట.* క్రింది చెప్పబడిన నియమాలు ఏ వ్యక్తికి వర్తించబడతాయో అనుదానిని గూర్చి ఈ పేరా యొక్క మొదటి వచనము గుర్తిస్తుంది: అభిషేకించబడి, వస్త్రములు ధరించుకొనిన, **ప్రధానయాజకుడు** (21:10). స్పష్టముగా, యెహోవా ప్రధాన యాజకుని సూచించుచున్నాడు, నిర్గమకాండము 28లో వివరించబడిన విస్తృతమైన వస్త్రములు అతని కొరకు తయారు చేయబడినాయి. ఇతర యాజకులవలె, ఇతరుల మరణముల యొద్ద తన బాధను చూపించకూడదు మరియు అతడు **ఏ శవము దగ్గరకు పోరాదు** (21:11). అయితే, దుఃఖానికి సంబంధించిన పరిమితులు అతనికి మరింత కఠినమైనవి. ఆజ్ఞ ద్వారా సూచించబడిన విషయమైన మృతి పొందిన వ్యక్తి కొరకు విలపించుటకు అతను **తలకప్పును తీయకూడదు** లేదా **బట్టలు చింపుకొనకూడదు** అనగా ఏడ్చుటకు తన దుస్తులను తీసివేయాలి అని కాదు (21:10).

అంతేగాక, తనకు సన్నిహితమైన వారు మరణించునప్పుడు యాజకుడు దుఃఖించవచ్చును అను మినహాయింపు ప్రధానయాజకునికి వర్తించదు. అతడు **తన తండ్రి లేదా తన తల్లి కొరకు కూడా** - లేదా అతనికి దగ్గరగా ఉన్న ఇతరుల మరణానికి (తన భార్యతో సహా) దుఃఖించకూడదు (21:11). అతడు **పరిశుద్ధమందిరమును విడిచి వెళ్లరాదు** లేదా **తన దేవుని పరిశుద్ధమందిరమును అపవిత్రపరచరాదని** నియమం పేర్కొంటున్నది (21:12). సందర్భం దృష్ట్యా, ఈ శాసనం ఏమని చెప్పుచున్నదంటే, పరిశుద్ధ స్థలములో (మందిరము) అతడు తన పనులలో బిజీగా ఉన్నప్పుడు, ఒక స్నేహితుడు మరియు కుటుంబ సభ్యుని భూస్థాపన కొరకు కూడా అతడు తన పనిని విడిచిపెట్టకూడదు. దుఃఖించుట మరియు తన పనిపై దుఃఖమును వ్యక్తపరచుట ద్వారా పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచకూడదు.

**వచనములు 13-15.** *వివాహము.* ప్రధాన యాజకుని వివాహము సంబంధించిన నియమాలు సాధారణ యాజకులకు గల నియమాలకంటే మరింత మితమైనవి. ప్రధాన యాజకుడు **కన్యకను పెండ్లి చేసుకొనవలసి ఉంది**, మరియు ఆమె **తన ప్రజలలోనిదియై యుండవలెను**. మరొక మాటలో చెప్పాలంటే, అతడు చేసుకొనబోయే స్త్రీ ముందుగా ఎన్నడూ వివాహము చేసుకొనని స్త్రీ, మరియు ఇశ్రాయేలీయురాలై ఉండవలెను. కాబట్టి అతడు, **ఒక విధవరాలిని, విడాకులు తీసుకున్న స్త్రీని, జారత్వముతో తనను తాను అపవిత్రపరచుకొన్న స్త్రీ**, లేదా ఇశ్రాయేలీయురాలు కాని స్త్రీనైనా వివాహము చేసుకొనరాదు (21:13, 14). విడాకులు తీసుకొన్న స్త్రీ లేదా వేశ్యను వివాహము చేసుకొనుటకు యాజకునికి గల అదే పరిగణలు ప్రధాన యాజకునికి వర్తిస్తాయి: అతడు కూడా అపవిత్రమైన దేనినైనా విడిచిపెట్టవలసిన అవసరమున్నది.

అతడు విధవరాలిని వివాహము చేసుకొనటకు ఎందుకు అనుమతించబడలేదు? విధవరాలును వివాహము చేసుకోనుటలో ఏ అపవిత్రమును లేదా పాపమును లేదు. ప్రధానయాజకుడు విధవరాలును వివాహం చేసుకొనుటకు వ్యతిరేకముగా ఉన్న పరిమితికి వ్యాఖ్యనికులు ఇచ్చిన జవాబేమనగా ప్రధాన యాజకుని స్థానం యొక్క వంశపరమైన స్వభావమునకు సంబంధించినది. ప్రధాన యాజకుని కుమారుడు

తరువాత ప్రధాన యాజకుడగును. ప్రధాన యాజకుడు విధవరాలును వివాహం చేసుకొన్నట్లైతే, పూర్వపు వివాహము ద్వారా కలిగిన ఆమె కుమారుడు తరువాత ప్రధాన యాజకుడగుటకు లేదా పేరు పొందుటకు ప్రయత్నించును - మరియు "అహరోను యొక్క కుమారుడు" కానివాడు ప్రధాన యాజకుడగునని దాని అర్థము. అలాంటి పరిస్థితిని తొలగించుటకు, ప్రధాన యాజకుడు విధవరాలును వివాహం చేసుకొనకూడదు.

21:15చే ఈ అభిప్రాయానికి మద్దతు ఇవ్వబడినది, ఇది ఈ నియమం కొరకు ఉంచబడిన కారణాన్ని ఇస్తుంది: **తన ప్రజలలో తన సంతానమును** [లేదా "విత్తనము"] **అపవిత్రపరచకూడదు.** అహరోను సంతతికానివాడు ప్రధాన యాజకుడైతే, ఒక విధంగా "సంతానము" "అపవిత్రపరచబడవచ్చును."

అర్థం ఏదైనా, ప్రధాన యాజకుని పరిశుద్ధపరచు **యెహోవా** ఆయనే అని ధృడంగా చెప్పుట ద్వారా నియమముపై దేవుడు తన ఆమోదమును తెలియజేసెను. ఈ కారణంగా, ప్రధాన యాజకునికి సంబంధించిన నియమములను తీవ్రముగా తీసుకొనవలెను.

## యాజకుని పని నుండి అనర్హుని చేసే లోపాలు (21:16-24)

**16మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 17నీవు అహరోనుతో ఇట్లనుము - నీ సంతతివారిలో ఒకనికి కళంకమేదైనను కలిగినయెడల అతడు తన దేవునికి ఆహారము అర్పించుటకు సమీపింపకూడదు. 18ఏలయనగా ఎవనియందు కళంకముండునో వాడు గ్రుడ్డివాడేగాని కుంటివాడేగాని ముక్కిడివాడేగాని విపరీతమైన అవ యవముగల వాడే గాని 19కాలైనను చేయినైనను విరిగినవాడే గాని 20గూనివాడేగాని గుజ్జువాడేగాని కంటిలో పువ్వు గల వాడేగాని గజ్జిగలవాడేగాని చిరుగుడుగలవాడేగాని వృషణములు నలిగినవాడేగాని సమీపింపకూడదు. 21యాజకుడైన అహరోను సంతానములో కళంకముగల యే మనుష్యుడును యెహోవాకు హోమద్రవ్యములను అర్పించుటకు సమీపింపకూడదు. అతడు కళంకముగలవాడు; అట్టివాడు తన దేవునికి ఆహారము అర్పించుటకు సమీపింప కూడదు 22అతి పరిశుద్ధమైనవేగాని, పరిశుద్ధమైనవేగాని, తన దేవునికి అర్పింపబడు ఏ ఆహారవస్తువులనైనను అతడు తినవచ్చును. 23మెట్టుకు అతడు కళంకముగలవాడు గనుక అడ్డతెరయెదుటికి చేరకూడదు; బలిపీఠమును సమీపింపకూడదు; 24నా పరిశుద్ధస్థలములను అపవిత్రపరచకూడదు; వారిని పరిశుద్ధపరచు యెహోవాను నేనే అని వారితో చెప్పుము. అట్లు మోషే అహరోనుతోను, అతని కుమారులతోను ఇశ్రాయేలీయులందరితోను చెప్పెను.**

అధ్యాయపు చివరి విభాగము ఆహారోను వంశస్థుడు ఒక యాజకుని పని చేయడానికి అనుమతించబడకుండా నిరోధించే లోపాల యొక్క జాబితాను తెలియజేస్తుంది. యెహోవా తన పరిశుద్ధ స్థలములో పనిచేయు యాజకులు, వారు అర్పించు జంతువుల వలె, "లోపము లేని" వారిగా ఉండాలని ఉద్దేశించాడు.

**వచనములు 16, 17.** కళంకము లేని యాజకుడు ఉండాలనే ఉద్దేశమును నెరవేర్చుటకు: అహరోనుకు ఉన్న ఆయన సందేశమేమనగా తన **సంతతిలో** (లేదా "వంశం") ఎవరు కూడా - అనగా, యాజక వంశావళిలో - శరీరక **కళంకము** ఉన్న ఎవరు బలులు (**తన దేవునికి ఆహారము**) అర్పించుటకు అనుమతించబడరు.

**వచనములు 18-21.** పరిశుద్ధ స్థలములో పని చేయుట నుండి యాజకుని అనర్హుని చేయు కొన్ని నిర్దిష్ట లోపాలను నమోదు చేయుట యెహోవా కొనసాగించెను. NASBలో కనుగొనబడినట్లు, ఈ లేవీయులు సేవ చేయుట నుండి తొలగించబడినారు: **గ్రుడ్డివాడు కుంటివాడు ముక్కిడివాడు విపరీతమైన అవ యవముగల వాడు కాలైనను చేయినైనను విరిగినవాడు గూనివాడు గుజ్జువాడు కంటిలో పువ్వు గల వాడు గజ్జిగలవాడు చిరుగుడుగలవాడు వృషణములు నలిగినవాడు** (21:18-20).

ఈ ప్రకరణలో కొన్ని హెబ్రీ పదాలు అర్థం చేసుకొనుటకు క్లిష్టమైనవి. ఇతర అనువాదాలతో పోలిక ద్వారా ఇది ప్రదర్శించబడుతుంది. ఉదాహరణకు, CEV ఈ అనువాదమును ఇస్తుంది:

> "ఒకడు గ్రుడ్డివాడు లేదా కుంటివాడు, తన ముఖం వికారంగా ఉంటే, *ఒక కాలుకన్నా ఇంకొక కాలు పొట్టిగా ఉంటే,* కాలు లేదా చెయ్యి విరిగిన యెడల, గూనివాడైతే లేదా గుజ్జువాడైతే, తన కన్ను లేదా *చర్మం రోగమును కలిగియుంటే,* లేదా వృషణములు నలిగినవాడైతే మీ సంతతిలోని ఎవరూ నా యాజకునిగా ఎప్పుడూ సేవచేయలేరు" (వక్కాణం చేర్చబడెను).

అయితే, లేఖనభాగము యొక్క సాధారణ సందేశము అర్థము చేసుకొనుటకు ప్రతీ లోపాన్ని సరిగ్గా గుర్తించాలన్న అవసరంలేదు. ఆయనను గౌరవించే బలులు అర్పించు యాజకులు భౌతికంగా సంపూర్ణముగా, అనగా పూర్తిగా లేదా సంపూర్తిగా ఉండాలని ఆయన ఉద్దేశం కలిగియుండెను (21:21).

ఈ లోపాలను గూర్చి రెండు విషయాలను చెప్పవలెను. మొదటిగా, అవి బహుశా ప్రతినిధిగా ఉద్దేశించబడియుండవచ్చు. వాక్య జాబితాలో చేయబడని లోపాలు ఒకడు కలిగియుండి అది స్పష్టమైతే, పరిశుద్ధ స్థలములో సేవ చేయుట నుండి అది యాజకుని అనర్హుని చేయును. 21:17లో ఉన్న సాధారణ నియమం ద్వారా అతడు తొలగించబడును. రెండవదిగా, జాబితా చేయబడిన కొన్ని లోపాలు అనగా "గజ్జి," "చిరుగుడు," లేదా విరిగిన "చెయ్యి" "కాలు" అనునవి తాత్కాలికమైన లోపాలు. లోపం తాత్కాలికమైనదైతే, యాజకుడు ఆ లోపం పోయేంత వరకు మాత్రమే తన సేవ చేయుట నుండి తొలగింపబడవలెను, అను నమ్మకం సహేతుకమైనదే.

**వచనములు 22-24.** లోపంతో ఉన్న యాజకుడు ఏమి చేయాలి లేదా ఏమి చేయకూడదు అను విషయాలను వివరించుట ద్వారా యెహోవా కొనసాగించెను.

**తన దేవుని యొక్క ఆహారమును** అతడు తినవచ్చును - **పరిశుద్ధమైనవిగా** ఎంచబడినవేగాని, **అతిపరిశుద్ధమైనవిగా** ఎంచబడినవేగాని **రెండిటిని** తినవచ్చును (21:22). అందువలన కళంకము కలిగిన యాజకుడు యాజకత్వపు ప్రయోజనలలో పాల్గొనుటకు నిషేధించబడడు. ఇతర యాజకులతో పాటు, అతడు యెహోవా యొద్దకు ప్రజలచే తేబడిన బలులలోనిది తినగలిగితే, ఇతర యాజకత్వపు ప్రయోజనాలను

కూడా అతడు పొందును అనునది సహజమే. ఉదాహరణకు, ఇశ్రాయేలీయులు ఇచ్చే దశమభాగాలలో భాగమును మరియు యెహోవా యొద్దకు (మరియు యాజకుని యొద్దకు) తెచ్చే ప్రథమ ఫలములలోని భాగమును అతడు ఒకే విధంగా పొందుకొనును.

అతడు **అడ్డతెరయెదుటికి చేరకూడదు** (అనగా, పరిశుద్ధ స్థలములో అతడు ప్రవేశించకూడదు), మరియు అతడు **బలిపీఠమును సమీ పింపకూడదు** (21:23). యాజకుని యొక్క పని పరిశుద్ధ స్థలములోనికి వచ్చి బలిపీఠంపై బలులను అర్పించుటే కాబట్టి, యాజకుల యొక్క ప్రాథమిక పనులు చేయుట నుండి అతడు పూర్తిగా అనర్హత కలిగియున్నాడు.

ఇశ్రాయేలీయుల దేవుడైన **యెహోవాయే** ఈ నియమాలకు ఆధారం (21:23). యాజకులను పవిత్రపరచినది ఆయనే. యెహోవా ఈ సందేశమును ఇచ్చెను అని చెప్పుట ద్వారా, ఈ అధ్యాయము ప్రారంభమైనట్లే ముగుస్తుంది; కానీ ఈ నియమాల తుది గ్రహీతలకు పేరు పెట్టుటలో భిన్నంగా ఉన్నది. అధ్యాయము యొక్క ప్రారంభములో సందేశము "యాజకులకు" ఇయ్యబడినదని "యెహోవా" చెప్పెను (21:1). ముగింపులో, లేఖనభాగం ఏమి చెప్పుచున్నదంటే ఈ నియమాలు **మోషే** ద్వారా **ఇశ్రాయేలీయుల ప్రజలందరికి** అలాగే **అహరోనుకు అతని కుమారులకు** చెప్పబడినవి (21:24). యాజకులకు సంబంధించిన నియమాలు ప్రత్యేకముగా వారికి వర్తించినప్పటికీ, ఇశ్రాయేలీయులందరూ వాటిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది.

## అన్వయము

### వికలాంగులైన ప్రజలకు వ్యతిరేకముగా దేవునికి పక్షపాతం లేదు

### (21:16-24)

సేవ చేయుటకు యాజకుని అనర్హుని చేసే "లోపాలను" గూర్చి 21:16-24లో ఉన్న నియమాలు నేడు వింతగా కనబడుతున్నాయి. మన దినములో, ఒక వ్యక్తి యొక్క వైకల్యానికి దృష్టిని కేంద్రీకరించడం రాజకీయంగా మరియు సామాజికంగా ప్రమాదకరమని భావిస్తారు.

చాలామంది ఆధునిక పాఠకులు ఈ వాక్యమును గూర్చి విచారము కలిగియున్నారు. బైబిలును (మరియు దేవుని) కాపాడుకొనుటకు వైకల్యాలు లేదా వ్యక్తిగత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి (లేదా అతడు) దుర్వినియోగం చేసాడనే ఆరోపణకు వ్యతిరేకముగా ఏమైనా చెప్పవచ్చా?

వాస్తవానికి, ఒక విశ్వాసి దేవుని వాక్యాన్ని అర్థంచేసుకోలేనప్పటికీ, అది సత్యమని అంగీకరించును. బైబిలు ఒక నియమం కొరకు ఒక కారణమును కేటాయించలేనిదైతే, వ్యాఖ్యానిత ఇచ్చిన ఏ కారణమైనా ఊహాజనితమైనదని కూడా అతడు గుర్తిస్తాడు. ఇది అంచనా వేయబడిన సమాచారం కావచ్చు, కానీ అది అంచనా

వేయబడినదే; బైబిలు స్పష్టముగా ఏమి బోధిస్తున్నదో దానికి సమానముగా దానిని ఆలోచించకూడదు. అయినప్పటికీ, వికలాంగులకు సంబంధించి వివక్షతపై ఉన్న ప్రశ్నలను గూర్చి, అనేక వాస్తవాలను పరిగణలోనికి తీసుకొనవలెను.

మొదటిది, గ్రుడ్డివారు లేదా చెవిటివారు ప్రయోజనం పొందుట లేదా వెలుగులోనికి వచ్చుట అనునది లేవీయకాండము ముందుగా ఖండించినది (19:14). తమ్మును తాము ప్రేమించుకొనుచున్నట్లు ఇతరులను కూడా ప్రేమించవలెను అని ఆజ్ఞ ఇయ్యబడిన ఇశ్రాయేలీయులలో వారు కూడా ఉన్నారు (19:18). పెంటాటుక్ వికలాంగులకు వ్యతిరేకముగా పక్షపాతం కలిగిలేదని ఈ శాసనాలు ప్రదర్శిస్తున్నాయి.

రెండవది, 21వ అధ్యాయములో "లోపాలను" గూర్చి ఉన్న నియమాలు యాజకులకు మాత్రమే వర్తిస్తాయి కానీ ఇశ్రాయేలీయులందరికి కాదు. ఒక యాజకుని యొక్క పనిని ఒకడు పరిగణలోకి తీసుకొన్నప్పుడు, లోపాలను గూర్చి ఉన్న నియమం క్రియాశీలంగా అవసరమైనదని గుర్తిస్తాడు. విమానం నడిపేవారు వాణిజ్య విమానాలు నడుపుటకు అనుమతి పొందక ముందు కొన్ని భౌతిక పరీక్షలలో ఉత్తీర్ణులవ్వాలి. ఎందుకు? ఎందుకనగా పరిక్షించబడిన భౌతిక లక్షణాలు అనునవి విమానమును జాగ్రత్తగా నడుపుటకు అవసరమైయున్నవి. ఒక ప్రయాణికుడు ఎక్కుతున్న విమానము గ్రుడ్డివానిని నిషేధించుట వలన గ్రుడ్డివారి పట్ల "పక్షపాతము కలిగియుందని" ఫిర్యాదు చేయుటకు ఏ ప్రయాణికుడు ముందుకురాడు. కొన్ని నిర్దిష్టమైన సామర్ధ్యతలు కలిగియున్న వ్యక్తులనే విమానం నడుపుటకు తీసుకొనుట అనునది పక్షపాతం కాదు; అవి క్రియాశీలగా అవసరమైనవి.[9] అదేవిధంగా, కొన్ని నిర్దిష్టమైన భౌతిక నైపుణ్యాలు - అనగా శక్తి, బలము, మంచి కనుదృష్టి - అనునవి యాజకునికి తన పని చేయుటకు అవసరమైయున్నవి. యాజకత్వపు పని అనునది వధించుట, ముక్కలు నరుకుట, మరియు జంతువుల యొక్క తొక్క తీయుట మరియు వాటిని బలిపీఠంపై పెట్టుట, మంటను వెలిగించుట, వ్యర్ధాలను తొలగించుట, మరియు ఇతర క్లిష్టమైన భౌతిక మరియు మానసిక పనులు కలుపుకొని ఉంటాయి. సాధారణంగా చెప్పాలంటే, జాబితా చేయబడిన లోపాలు కలిగియున్నవారు యాజకుడు చేయవలసిన పనులను చేయలేక పోవచ్చు.

మూడవది, ఈ నియమాలు అనునవి ఒక యాజకుని తన సామర్థ్యంతో పనిచేయిస్తుంది లేదా యాజకుని పని చేయుట నుండి యాజకుని ఆపుతుంది.[10] అలాంటి లోపాలు కలిగియున్న వ్యక్తి యాజకుడు అవ్వకూడదని అవి చెప్పుటలేదు; లేదా అట్టివాడు యాజక ప్రయోజనాన్ని పొందకూడదు అని కూడా చెప్పుటలేదు (21:22 దానిని స్పష్టం చేస్తున్నది). John H. Hayes ఇలా వ్రాసారు,

> యాజకత్వపు వ్యవస్థలో, అహరోను ఇంటిలో సంతతివాడైన ఎవరైనా యాజకత్వపు హక్కును స్వతంత్రించుకొనవచ్చును గాని భౌతిక లోపాలను (17-21 వచనములు) కలిగియున్న వ్యక్తి యాజకత్వపు ప్రయోజనలలో పాల్గొనినప్పటికీ అతడు మందిరపు [గుడారపు] పనులలో ఉండుటకు నిషేధించబడును.[11]

లోపం ఉన్న యాజకుడు పరిశుద్ధ స్థలములో ప్రవేశించకూడదు, కానీ బలిపీఠంపై అర్పించబడే ఆహారమును తినవచ్చును. ఒక విధంగా చెప్పాలంటే, లోపం

కలిగియున్న యాజకుడు కూడా (బలులను తినుటకు మరియు దశమభాగాలు మరియు ప్రథమ ఫలాలు తీసుకొనుటకు అనుమతించబడుట ద్వారా అతడు చెల్లించబడుతున్నాడు అని చెప్పవచ్చును). అనర్హుడైన లేవీయుడు ఒక యాజకునిగా మద్దతు ఇయ్యబడుటకు అర్హత కలిగియున్నాడు, కానీ సాధారణంగా యాజకులు చేసే పనులు అతడు చేయకూడదు.

నాల్గవది, పరిశుద్ధమైన స్థలములో దాని యొక్క సేవలు ఉత్తమైనవిగా కొనసాగాలని దేవుడు కోరుకున్నాడు. మందసము కప్పబడిన యుండిన బంగారము శ్రేష్టమైన బంగారమై యుండాలి. "ప్రథమ ఫలాలు"గా ఉత్తమమైనవాటినే అర్పించవలెను. ఆయనకు అర్పించుటకు "లోపములేని" ఉత్తమమైన జంతువులనే దేవుడు కోరెను. "అపవిత్ర వ్యక్తులు" వారియొక్క అపవిత్రత సమయములో పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు అనుమతించబడలేదు. ప్రధాన యాజకుని వస్త్రాలు మానవ చేతులు తయారు చేయగల ఆకట్టుకునే వస్త్రాలు. మందిరములో ఆరాధన నడిపించుటకు భౌతిక లోపములను కలిగిన యాజకులను దేవుడు అనుమతించుట అనునది ఆశ్చర్యాన్ని కలిగించియుండవచ్చు. "బలి చేయబడే జంతువువలె బలి అర్పించే యాజకుడు కూడా *దోషము లేనివాడై* యుండవలెను," అని Jacob Milgrom గ్రహించారు.[12]

దేవుడు అలాంటి విషయాలను ఎందుకు పట్టించుకుంటున్నాడు? పరిశుద్ధ స్థలము మరియు దానికి అనుబంధం కలిగియున్నవన్ని - దానిలో పనిచేయు యాజకునితో కలిపి - యెహోవాకు మరియు ఆయన పరిశుద్ధతకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఏదైనా కానీ ఉత్తమమైనది అల్పమైన దేవుని యొక్క చిత్రమును ప్రసారం చేస్తుంది. అయితే, పరిశుద్ధ స్థలములో ఉన్న సేవలలో ఉత్తమమైనది మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తే, దేవుని యొక్క సాన్నిధ్యం మరియు పరిపూర్ణత ప్రతిబింబిస్తుంది మరియు ఆయన నామం మహిమపరచబడుతుంది!

దేవుడు పూర్ణముగా పరిశుద్ధుడు, ఆయన ఇల్లు, మరియు ఆ ఇంటిలో సేవ చేయువారు గనుక, వారు ఆయన యొక్క పరిశుద్ధతను ప్రతిఫలింపజేయవలెను. అందువలన, ఏ విధము చేతనైనను విలువలో ఇతరులతో తక్కువకాని "లోపముల"తో ఉన్న వ్యక్తులు, అక్కడ సరైన వ్యక్తులు కారు. "అసహజమైనదానికి దేవుని యొక్క ఆచార పనులలో స్థానం లేదు."[13]

## శారీరక స్వరూపాలను గూర్చి దేవుడు శ్రద్ధ వహిస్తాడా? (21:16-24)

సమూయేలు, దేవుని యొక్క నిర్దేశం క్రింద సౌలు తరువాత రాజు కొరకు యెష్షయి కుమారుల నుండి అభిషేకించుటకు సిద్ధపడ్డాడు, యెష్షయి యొక్క పెద్ద కుమారుడు, ఎలీయాబు ఆ పని కొరకు సరియైన వానిని కనుగొన్నాను అని భావించాడు. "అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను అతని రూపమును అతని ఎత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టు వాటిని యెహోవా లక్ష్యపెట్టడు, నేను అతని త్రోసివేసియున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టును గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" (1 సమూ. 16:7). ఈ

వాక్యభాగము చెప్పేది, “మీరు ఎలా ఉన్నారు అను దానిని గూర్చి దేవుడు పట్టించుకోడు!” ఆ ఆలోచన మనలో చాలా మందికి ఓదార్పునిస్తుంది!

ఇందుమూలముగా లేవీయకాండము 21 చదివి దేవుడు కొందరిలో ఉన్న లోపాలు మరియు మచ్చలను బట్టి యాజకులుగా తిరస్కరించాడు అని తెలుసుకొనుట ఏదో కొంత దిగ్భ్రాంతిని కలుగజేస్తుంది. ఈ దృశ్యంలో వాస్తవానికి దేవుని వివక్షత లేని విధానాన్ని ఉల్లంగిస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానము, ముందు ఇవ్వబడిన కారణములను బట్టి “కాదు.” పాత నిబంధన వ్యవస్థలోని యాజకులది ఒక ప్రత్యేకమైన స్థితి. వారు దేవుణ్ణి మరియు ఆయన యొక్క పరిశుద్ధతకు ప్రాతినిధ్యం వహించేవారు; అలా తగిన విధముగా చేయుటకు, వారు “లోపం లేనివారై” ఉండాలి.

క్రొత్త నిబంధనలోని సంగతి ఏంటి? మనం జీవిస్తున్న ఈ క్రీస్తు నియమ కాలంలో మన రూపాన్ని గూర్చి దేవుడు ఏ విధమైన ఆలోచన కలిగి యున్నాడు అని చెప్పుటకు ఏదైనా ఉందా? సాధారణంగా, క్రొత్తనిబంధన బోధ 1 సమూయేలులో ఉన్న వాక్యభాగము యొక్క సత్యాన్ని అంగీకరిస్తుంది. క్రొత్తనిబంధన కాలంలో అతిపెద్ద వివక్ష అను సమస్య సామర్థ్యాలు లేదా రూపము మీద కాదు కానీ జాతీయతపై ఉండేది. యూదులు అన్యులతో కలిసి ఉండేవారు కాదు. ఆ సంగతి ప్రేరేపాన గల రచయతల ద్వారా గట్టిగా స్థిరపడిపోయింది. పౌలు, “ఇందులో యూదుడని గ్రీసుదేశస్తుదని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తు నందు మీరందరును ఏకముగా ఉన్నారు” (గలతీ. 3:28). దేవుడు ఒక వ్యక్తిని రక్షించినప్పుడు, ఆయన లోకములో అతడు కలిగియున్న స్థానమును పట్టించుకోడు. ఆ వ్యక్తి రక్షించబడిన తరువాత, అతడు లేదా ఆమె దేవుని యొక్క కుమారుడు లేదా కుమార్తె మరియు యేసు యొక్క శిష్యుడు లేదా శిష్యురాలు. ఒక వ్యక్తి యొక్క వంశావలిని లేదా రూపాన్ని దేవుడుపట్టించుకోడు, యేసుక్రీస్తులో అందరూ ఒక్కటే.

ఒక క్రైస్తవుని ప్రదర్శన విషయం అనునది పట్టించుకోవలసిన పరిస్థితి ఏదైనా ఉన్నదా? ఉన్నది. దేవుడు తన ప్రజలలో ప్రతి ఒక్కరు మంచి ప్రభావము కలిగియుండాలని కోరుకుంటాడు కాబట్టి (మత్తయి 5:13-16), క్రైస్తవులు ప్రతిరోజు ఇతరులకు ఎలా అగుపడతారో పరిగణలోకి తీసుకోవలెను. “యెహోవా హృదయములను పరిశీలించును” అనునది వాస్తవమే గాని ఇతర వ్యక్తులు ఒకని భౌతిక ప్రదర్శనను చూచి మరియు వారు చూచిన దానినిబట్టి వారు ముగింపులు ఇస్తారు.

ఇది తెలుసుకొని, ఇతరులు మన వైపు చూచినప్పుడు వారి ఏమి చూచుచున్నారో లేదా ఆలోచిస్తున్నారో అనుదానిని గూర్చి మనం జాగ్రత్తపడవలెనా? ఇతరులలో మంచి ప్రభావమును కలిగియుండాలి లేదా ఇతర ఆత్మలను రక్షించాలి అనే ఆందోళనలో ఉంటే, అప్పుడు మనం జాగ్రత్తపడాలి! వాస్తవానికి, పరిస్థితులు అనునవి సమయానికి సమయానికి, స్థలానికి స్థలానికి, మరియు సంస్కృతికి సంస్కృతికి మారుతూ ఉంటాయి, కాబట్టి ప్రతి సందర్భములో ఇతరులు ఎలా అగుపడాలి అనుదానిని గూర్చి ఏ క్రైస్తవుడు చెప్పబడలేదు. అయినప్పటికీ, ప్రతీ క్రైస్తవుడు అతని లేదా ఆమె క్రైస్తవ ప్రభావాన్ని మెరుగుపరుచుకోవడాన్ని లేదా తీరును మంచిగా తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఉండాలి.

కొన్ని అంశాలలో, మనం ఎలా కనబడుతున్నాము అనుదానిని గూర్చి మనం ఎక్కువ పట్టించుకోలేము; కానీ మనలో అందరము మనం నివసిస్తున్న ఈ భూమిపై ఉన్న ప్రజలలో మంచి ప్రభావాన్ని కలిగియుండునట్లు, "మనకున్న దానిలో ఉత్తమమైనది చేయవలెను."

---

సూచనలు

[1]"ఇశ్రాయేలు మొత్తం పవిత్రమైనదని లేవీ'యకాండం యొక్క వేదాంతశాస్త్రమునకు ప్రాధమికమైనప్పటికి, యాజకులు ప్రత్యేకంగా పరిశుద్ధంగా ఉంటారని మరియు ప్రధాన యాజకులు ఇంకా పరిశుద్ధంగా ఉంటారని అది మూసివేయలేదు. ఫలితంగా ఇశ్రాయేలు యొక్క యాజక కుటుంబాలకు ప్రవర్తనను గూర్చిన కటినమైన నిర్దేశాలు ఉన్నాయి," అని Ronald E. Clements చెప్పారు. (Ronald E. Clements, "Leviticus," in *The Broadman Bible Commentary*, vol. 2, *Leviticus-Ruth*, ed. Clifton J. Allen [Nashville: Broadman Press, 1970], 56.) [2]లేవీ గోత్రము "యాజక గోత్రముగా" తెలియబడినప్పుడు లేవీయులలో అహరోను సంతతివారు మాత్రమే యాజకులుగా సేవ చేయవచ్చును.అహరోను ఏ మగ సంతతియైనా యాజకత్వమునకు అర్హత కలిగినవాడే. [3]Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 290. అతని భార్య చనిపోయినప్పుడు దుఃఖపడవద్దు అని యెహెజ్కేలుకు ఉన్న దేవుని ఆజ్ఞ (యెహె. 24:15-27) అనునది అమోదించబడిన ఆచారానికి ఒక మినహాయింపు; అది ఏదో నేర్చుకోవటానికి సహాయపడేలా పరిశీలకులను ఆశ్చర్యం కలిగించుటకు ఉద్దేశించబడింది. [4]అక్షరాలా, హెబ్రీ బైబిలులో ఇలా చదువవచ్చు, "ఒక నాయకుడు [లేదా 'భర్త' లేదా 'యజమానుడు'] తన ప్రజల మధ్యలో, తనను తాను కలుషితం చేసుకుంటూ తన్నుతాను అపవిత్రపరచుకొనకూడదు." [5]C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 429. [6]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 209. ఇతర అనువాదాలలో కూడా, "తన తండ్రి బంధువులలో పెళ్లైన స్త్రీని గూర్చి తనను తాను అపవిత్రపరచుకొనకూడదు అని తెలుపుతున్నాయి" (REB); "కానీ వివాహం చేసుకున్న దగ్గరి స్త్రీ సంబంధం కోసం అతను తనను తాను అపవిత్రం చేసికోడు" (NJB); మరియు "లేకపోతే అతడు తన ప్రజలలో ఒక ప్రధాన వ్యక్తిగా తననుతాను అపవిత్రపరచుకోడు" (NKJV) [7]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 616; citing "Poems about Baal and Anath," in James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament*, 3rd ed. (Princeton, N.J.: Princeton University Press, 1969), 139. [8]Erhard S. Gerstenberger, *Leviticus: A Commentary*, trans. Douglas W. Stott, The Old Testament Library (Louisville: Westminster John Knox Press, 1996), 315. [9]ఈ ఉపమానము Sharlotte Roper అను నా భార్యచే సూచించబడినది. [10]James E. Smith చెప్పాడు, "శారీరములో మచ్చలు గల యాజకులు యాజకత్వము యొక్క అనేక ఆధిక్యతలను అనుభవించేవారు, కానీ వారు ఆరాధనా నాయకత్వము నుండి అనర్హులుగా ఉండేవారు"

(James E. Smith, *The Pentateuch*, 2nd ed., Old Testament Survey Series [Joplin, Mo.: College Press Publishing Co., 1993], 388).

[11]John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper & Row, 1988), 176. [12]Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 80. [13]Hayes, 176.